GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 1-06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# తల్లి పుట్టిన రోజే తనయుడి హత్య..

## స్నేహితులతో కలిసి మద్యం తాగుతుండగా దారుణం



మాదాపూర్, మే 31: తల్లి పుట్టిన రోజును పురస్కరించుకుని ఓ యువకుడు స్నేహితులతో కలిసి మద్యం తాగుతున్నాడు.. అదే సమయంలో మరో వ్యక్తి స్నేహితులతో వచ్చి మందు, డబ్బులు కావాలని అడుగగా.. ఇవ్వనని చెప్పాడు. ఆవేశంతో వారు కత్తులతో ఆ యువకుడిని పొడవగా మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ కృష్ణమోహన్ తెలిపిన కథనం ప్రకారం-మణికొండకు చెందిన జయంత్ గౌడ్ .. శుక్రవారం తన తల్లి లక్ష్మి పుట్టిన రోజు కావడంతో కేక్ కోసం రాత్రి 10 గంటల సమయంలో స్నేహితులతో కలిసి కొండాపూర్‌కు వచ్చి కేకును తీసుకొని వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఏడుగురు స్నేహితులతో కలిసి అతను హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్ వెనకవైపు ఉన్న నిర్మానుశ్య ప్రాంతంలో మద్యం తాగుతున్నారు. రాత్రి 1:30 గంటల సమయంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వచ్చి కత్తులతో బెదిరించి మద్యం బాటిల్, డబ్బులు అడిగారు. దీనికి జయంత్ గౌడ్ నిరాకరించగా వారిమధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కోపానికి గురైన దుండగులు జయంత్ గౌడ్‌ను కత్తులతో పొడిచి పరారయ్యారు. రాత్రి 1:30 గంటకు డయల్ 100 నుంచి సమాచారం అందుకున్న పోలీసులు తీవ్ర గాయాలతో ఉన్న జయంత్ గౌడ్‌ను యశోద హాస్పిటల్ కి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. జయంత్‌గౌడ్‌పై ఇది వరకే బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో హత్య కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



# జూలైలోనే 'స్థానిక' సమరం!

## ఎన్నికలకు రంగం సిద్ధం జూన్ చివర్లో నోటిఫికేషన్!

## ఆగస్టు రెండో వారం నాటికి ప్రక్రియ పూర్తికి యోచన

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. జూలైలోనే గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపాలిటీ ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. జూన్ చివరివారంలో నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆగస్టు రెండో వారం నాటికి ఎన్నికల ప్రక్రియను



# 300 గజాలు విస్తీర్ణం గల ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

మిగతా 2లో

**సీజనల్ వ్యాధుల ప్రజల అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లాలోని 169 బస్తీ దావఖానాలల్లో అందుబాటులో మందులు**

**సన్న బియ్యం పంపిణీతో సంతోషం వ్యక్తం చేస్తున్న పేదలు**

**నూతన రేషన్ కార్డులకు సర్వే చేపట్టాం: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరవాసుల తాగునీటి సమస్య పరిష్కారం కోసం కృష్ణ గోదావరి నుండి 15 టిఎంసిల నీరు అందించినందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జిహెచ్ఎంసి కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి సమీక్షా సమావేశం




# 300 గజాలు విస్తీర్ణం గల ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. రాజీ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, సివిల్ సప్లై, వైద్య ఆరోగ్యం, ఎలక్ట్రిసిటీ, విద్య తదితర అంశాలపై చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి కేటగిరీల వారీగా రుణాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ జిల్లాలో 41,726 మంది నిరుద్యోగ యువతకు రుణాలు అందించాలని లక్ష్యం కాగా 1,25, 595 మంది నిరుద్యోగ యువకులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో రాజీవ్ యువశక్తి పథకానికి రూ. 6230.52 కోట్లు కేటాయించిందని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో జన సాంద్రత పెరుగుతున్న నేపథ్యంలో అన్ని నియోజక వర్గాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు అలాగే నీటి నిల్వలు, ప్రజల అవసరాల మేరకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సన్న బియ్యం పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉగాది పండుగ రోజున సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని హైదరాబాద్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఏప్రిల్ మాసంలో అందించలేకపోయామని మే మాసం నుండి 653 రేషన్ షాపుల ద్వారా ప్రతి నెల 14500 మెట్రిక్ టన్నుల బియ్యం అందిస్తున్నామని అన్నారు. వర్షాకాలం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో మూడు నెలల కు గాను 42,619 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని కేటాయించడం జరిగిందని అందులోనుండి ఇప్పటివరకు 8440 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ షాపులకు అందించడం జరిగిందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. రేషన్ కార్డుల సర్వే ప్రక్రియ చేపట్టామని త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులో అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని అన్నారు.

## జూలైలోనే 'స్థానిక' సమరం!

పూర్తిచేయాలని భావిస్తున్నట్లు సమాచారం. దీనిపై సంబంధిత అధికారులకు మౌఖిక ఆదేశాలు వెళ్లాయని తెలిసింది. ఇప్పటికే ఓటర్ల జాబితా, వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పనులు ఓ కొలిక్కి వచ్చాయి. వీటన్నింటిపైనా ఉన్నతాధికారులు మరోసారి సమీక్ష నిర్వహించనున్నారు

**గ్రామ పంచాయతీలకే ముందు..!**

మూడు స్థానిక సంస్థల్లో మొదట గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని భావిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో 12,633 పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయని అ?ధికారికవర్గాలు చెబుతున్నాయి. ఈ పంచాయతీలన్నింటి పరిధిలో కలిపి 1,13,500కుపైగా వార్డులున్నాయి.

## టి ఆర్ జి ఎస్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్గొండ జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడుగా ధనావత్ నరేష్ నాయక్ ఎన్నిక

**ఈ ఎన్నిక పత్రం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ చేతుల మీదగా అందుకున్నారు.**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దామరచర్ల మండలం కొత్తపేట గ్రామపంచాయతీకి చెందిన ధనావత్ నరేష్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్లగొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా ఎన్నికైన ఈ సందర్భంగా ధనావత్ నరేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల పరిష్కారం దిశగా ఉద్యమాలను చేపడతామని గిరిజనులకు 10% రిజర్వేషన్ అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అదేవిధంగా గిరిజన గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీగా ఈ ప్రభుత్వం ప్రకటించాలని వారు కోరారు. నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు



ధనవత్ శ్రీను నాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీనునాయక్, నాగు నాయక్ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటా మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్, మే 31(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సికిలమెట్ల సత్యనారాయణ శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా మరణించాడు. వారి మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రత్తిపెల్లి యాదయ్య, భూపని బలరాం, దూసరి వెంకటేష్ గౌడ్, శికిలమెట్ల ప్రసాద్, విశ్వంభర రిపోర్టర్ ప్రభాకర్, సికిల మెట్ల హేమేందర్, రాములు, యాదయ్య, నేనావత్ కిరణ్, దోమల పెల్లి కిరణ్, వడ్డేపల్లి శివ, తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడలో సందడి చేసిన "బద్మాషులు" చిత్రబృందం

మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 31: జూన్ 6న థియేటర్లలో విడుదల కానున్న "బద్మాషులు" సినిమా ప్రమోషన్లో భాగంగా, శనివారం ఈ చిత్రం బృందం మిర్యాలగూడ పట్టణంలో సందడి చేసింది. రాఘవ థియేటర్ వద్ద అభిమానులతో మమేకమై, సినిమా విశేషాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సినిమా బ్రోచర్లు విడుదలయ్యాయి. అనంతరం, చిత్ర నటులు చింతల మహేష్, విద్యాసాగర్ కారంపూరి, మురళీధర్ గౌడ్లు సినిమాలోని సంభాషణలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. దర్శకుడు శంకర్ చేగూరి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ, "బద్మాషులు" చిత్రం ప్రతి ఒక్కరినీ రెండు గంటల పాటు నవ్వించాలనే లక్ష్యంతో రూపొందించామని, ఇందులోని పాత్రలు మన ఊరి మనుషుల మాదిరిగా సహజంగా ఉంటాయని వెల్లడించారు. ఈ సందర్భంగా విడుదలైన ప్రమోషనల్ సాంగ్ "జిందగీ బిలాలే"కి, అలాగే ఇప్పటికే విడుదలైన టీజర్కు విశేష స్పందన వస్తోందని తెలిపారు. ఈ సినిమాను బి. బాలకృష్ణ, ఇ. రామశంకర్ కలిసి నిర్మిస్తున్నారు. కథానాయకుడిగా నటించిన మహేష్ చింతల స్థానికంగా అడవిదేవులపల్లి మండలానికి చెందినవారిగా ఉండడం, మిర్యాలగూడలో విద్యాభ్యాసం చేయడం విశేషం. మహేష్కు మిత్రులు, అభిమానులు ఘనంగా సన్మానం చేసి, సినిమా ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. చివరగా, జూన్ 6న థియేటర్లలో విడుదలయ్యే "బద్మాషులు" చిత్రాన్ని చూసి ప్రేక్షకులు ఆదరించాలని చిత్రబృందం కోరింది.



# టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలిన మల్కాజ్గిరి జర్నలిస్టులు

**జర్నలిస్టుల సంక్షేమానికి అహర్నిశలు కృషి: రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్**

**క్రైమ్ మిర్రర్ మల్కాజ్ గిరి:** టీజేఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో జరిగిన 25వ రజతోత్సవ వేడుకలకు మల్కాజ్గిరి సర్కిల్ నుంచి వందలాదిమంది జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీయూడబ్ల్యూజే కార్యదర్శి గుండు ముత్తయ్య స్థానిక జర్నలిస్టులతో కలిసిమల్కాజిగిరి చౌరస్తా గాంధీ పార్క్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జర్నలిస్టులతో ర్యాలీగా నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ లో జరుగుతున్న టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని తెలంగాణ ఉద్యమానికి బాసటగా నిలచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన సంఘటనలను గుర్తు చేసారు. 2001లో ప్రారంభమైన ఉద్యమం నేటికీ 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలు జరుపుకోవడం సాహసోపేతం అయినప్పటికీ దీనిని రాష్ట్ర జర్నలిస్టులు అందరూ కలసి విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని, జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేసే విదంగా తమ ప్రణాళికలను ముందుకు కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బద్దుల మురళీకృష్ణ యాదవ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జార్జ్ విల్సన్, ప్రధాన కార్యదర్శి గిరి గౌడ్ గడ్డమీది, సీనియర్ జర్నలిస్టులు అక్కల రాజేందర్ గౌడ్ , దోశెట్టి పాండు గౌడ్, వెంకటరమణ నాయుడు, వినోద్,శివ గౌడ్,సాయికిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# డీసీఎం డ్రైవర్ రిమాండ్..!

**రైతు మృతిలో అదుపులోకి...!**

**వివరాలు వెల్లడించిన నవాబ్ పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్..!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ఓ రైతు మృతికి కారణమైన డీసీఎం డ్రైవర్ ను రిమాండుకు తరలించినట్లు నవాబు పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం వట్టిమీనేపల్లి గ్రామానికి చెందిన గొల్ల కిష్టయ్య అనే రైతు పొలం దెగ్గర నిలబడి ఉండగా శంకర్ పల్లి వైపు నుండి వస్తున్న డీసీఎం డ్రైవర్ మద్యం మత్తులో నిర్లక్ష్యంగా అతివేగంగా వచ్చిన డీసీఎం ఢీకొనడంతో రైతు కిష్టయ్య అక్కడికక్కడే మృతి చెందిన సంగతి తెలిసిందే. వారి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై అరుణ్ కుమార్ నిందితుడు డీసీఎం డ్రైవర్ హత్యర్ సందీప్ ని అదుపులోకి తీసుకున్నారు. దీంతో నిందితున్ని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించివాహనాలను నడిపించరాదని, తాగి వాహనాలు నడిపించి రోడ్డు ప్రమాదాలకు కారణమైతే జైలుకు తప్పదని హెచ్చరించారు.






# జర్నలిస్టుకి దక్కిన అరుదైన గౌరవం

**-బండి కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ కి అరుదైన గౌరవం దక్కింది. శనివారం దక్షిణ భారతదేశంలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ ఊటీ లోని జెమ్ పార్క్ హెూటల్ లో ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో జర్నలిస్టు ఖమ్మం జిల్లాకు చెందిన బండి కుమార్ కి గౌరవ డాక్టరేట్ అందజేశారు. డాక్టర్ పి.మోహన్ నాయర్, డాక్టర్ కిమ్, డాక్టర్ ఎ.గోపి కన్నన్, డాక్టర్ ఎస్.బాల మురగన్, డాక్టర్ ఎం. కదిర్వెల్, డాక్టర్ ఆర్. సురేష్ బాబు చే ఈ డాక్టరేటును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేటును ప్రదానం చేసినందుకు ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, వైరా నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేత కమతం రామకృష్ణ, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.



# జర్నలిస్టుల సమస్యల పై పోరాడుదాం

- **జూన్ లో జరిగే ఐఎఫ్ డబ్ల్యు జే జాతీయ మహాసభను జయప్రదం చేద్దాం**
- **టి జె యు రాష్ట్ర కార్యదర్శి దశరథ**

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పోరాడి సాధిద్దామని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ అన్నారు. శనివారం రోజున ఎస్వి కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రిడేషన్ కార్డులు కల్పించాలని, 50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్ నెలలో హైదరాబాదులో జరిగే ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ సమావేశాల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులకు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుక్క అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, జిల్లా కోశాధికారి భైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందిన తమ వంతు కృషి చేస్తా...!

**నూతన తహసీల్దార్ బుచ్చయ్య...!**




**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మండల వాసులకు మెరుగైన సేవలు అందిన తమ వంతు కృషి చేస్తానని నవాబ్ పేట్ తహసీల్దార్ బుచ్చయ్య అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ బుచ్చయ్య మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువపత్రాల అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువచేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం రెవిన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. అందరూ తమ విధులు పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, ప్రజలకు అందు బాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, రెవెన్యూ సిబ్బంది, ఆయనను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ జయరాం బదిలీపై సంగారెడ్డి వెళ్లారు.



## విశ్వవిద్యాలయం సీనియర్ అసిస్టెంట్ కె.సీతాలక్ష్మీ పదవీ విరమణ

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కె.సీతాలక్ష్మీ శనివారం ఉద్యోగ విరమణ పొందారు. రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీతాలక్ష్మీని రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్ ఘనంగా సన్మానిఅంచారు. ఆమె చేసిన సేవలను ఉద్యోగులు ఈ సందర్భంగా కొనియాడారు. తన 28 ఏళ్ల ఉద్యోగ జీవితంలో అంకితభావంతో విశ్వ విద్యాలయంలో సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ నిబద్ధతగా కష్టపడి పని చేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సీతాలక్ష్మీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాసానికి కిషోర్ వికాస్ విశేష కృషి

**ప్రథమ్ ఫౌండేషన్ నుంచి కిషోర్ వికాస్ కార్యకర్తలకు గౌరవ సర్టిఫికెట్లు**

**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్ ) :** ప్రథమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే నెల 31 వ తేదీ వరకు సమ్మర్ క్యాంపు నిర్వహిం చారు.కిషోర్ వికాస్ కేంద్రాలలో కిషోర్ వికాస్ సిలబస్ తో పాటు ప్రథమ ఫౌండేషన్ సిలబస్సు కూడా అనుసంధానం చేసుకొని సమ్మర్ క్యాంపు సమ్మర్ క్యాంపు లో విద్యార్థుల కు బోధించారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ లోని మైలార్ దేవ్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ముగింపు కార్యక్రమం జరిగింది. 50 మంది కార్యకర్తలకు వాలంటరీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కిషోరీ వికాస్ కార్యకర్తలు బ్లాక్ బోర్డులకు పెయింటింగ్ వెయ్యడం జరిగింది కిషోరీ వికాస్ కార్యకర్తలు బ్లాక్ బోర్డులకు పెయింటింగ్ వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం ఈ సందర్భంగా ప్రథమ్ ఫౌడషన్ నిర్వహాకులు మాట్లాడుతూ...ఈ సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, నైపుణ్యాలు, మరియు నైతిక విలువలను పెంపొందించడానికి మంచి అవకాశమైంది. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు మా ప్రాధాన్యత ఉంటుంది,అని తెలిపారు.ఈ కార్యక్రమం లోకిషోర్ వికాస్ కార్యకర్తలకు ఐ లక్ష్మి అడికే శ్రావణి పాల మౌనిక స్వప్న సాల్ కుట్టి లక్ష్మి రుచిత లక్ష్మి స్వాతి ఇంకా మొత్తం 50 మంది కార్యకర్తలకు వాలంటరీ పాల్గొన్నారు.




## పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్**




**గండిపేట్(క్రైం మిర్రర్):** పండుగలను ప్రజలంతా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం సర్కిల్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మీర్జా రహమత్‌బేగ్, అదనపు డీసీపీ కె.శ్రీనివాస్‌రావు, అత్తాపూర్ సీఐ, ఏఎంవోహెచ్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, ఎస్ఎస్‌లు, ఎస్ఎఫ్ఏలు, జవాన్లు, ఎంఐఎం, కాంగ్రెస్ నాయకులు నవాజుద్దీన్, ఆరిఫ్, ఇస్మాయిల్, నయీమ్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకమీషనర్ రవికుమార్ మాట్లాడుతూ పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవలన్నారు. పారిశుధ్య నిర్వహణకు అదనపు వాహనాలు, కార్మికులు, బ్లాక్ కవర్స్ అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రజలు రోడ్లపై వ్యర్థాలు వేయకుండా చూడాలన్నారు. ప్లాస్టిక్ బ్లాక్ కవర్లను అందించడం జరుగుతుందని అందులో వ్యర్థాలను వేసి ప్రతి రోజు ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల కూపంలో మణికొండ ప్రజా సమస్యలు అధికారులకు పట్టడం లేదు

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**



**గండిపేట్(క్రైం మిర్రర్):** సమస్యల కూపంలో ఉన్న మణికొండ ప్రజలను ఇబ్బందుల నుంచి కాపాడాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి నాయకులు శనివారం పైపులైన్ రోడ్డు సుందర్ గార్డెన్ పరిసర ప్రాంతాలలోని ప్రజలతో మమేకమై స్థానిక సమస్యల సేకరణలో చురుకుగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో గణనీయంగా జనాభా పెరిగిందన్నారు. జనవసరాలకు అనుగుణంగా తగినన్ని మరుగు దొడ్లు నిర్మించని కారణంగా మణికొండలో ప్రధాన రహదారి పైపులైన్ రోడ్డులో తిరిగే ప్రజలు సుందర్ గార్డెన్ పక్కనున్న షిర్డీ సాయి రోడ్డు నెంబర్ 1 వీధిని మూత్ర విసర్జన కోసం వాడుతున్నారన్నారు. ఈ వీధికి మూత్ర విసర్జన వీధి అని బోర్డు పెడితే బాగుంటుందన్నారు. ఇష్టానుసారంగా పెంచిన ఇంటి పన్ను విషయంలో నోటీసులు జారీ చేయనందుకు తమకు పెంచిన ఇంటి పన్నుపై కనీసం చట్టపరంగా విజ్ఞప్తి చేసుకునే అవకాశం ఇవ్వకపోవడంతో ప్రజలు తూర్పార పడుతున్నారన్నారు. రహదారి భద్రత విషయంలో సరైన సాంకేతికత పద్ధతులు పాటించకుండా తమ ఇష్టానుసార స్పీడ్ బ్రేకర్లు నిర్మించడం వల్ల ద్విచక్ర వాహనాదారులు, గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, గోరుకంటి విఠల్, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, సుమనళిని, హరి, చెరుకూరి బాలాజీ, భానుచందర్, ఆరిఫ్ మహ్మద్, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, రాజేంద్రప్రసాద్, బుద్దోలు బాబు, శ్రీనివాస్‌చారి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2 న టీజేఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్**

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకుందాం చేయాలని పార్టీ శ్రేణులకు జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ పిలుపునిచ్చారు. త్యాగాల పునాదుల మీద సబ్బండ వర్గాలు ఏకమై నాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి సాధించుకున్న తెలంగాణను గత పదేళ్లుగా టీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కాకుండా దొరికిన కాడికి ప్రభుత్వ సంపదను దోచేసి అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ సమైక్యవాదుల కంటే ఉద్యమకారుల పట్ల కడు దుర్మార్గంగా వ్యవహరించిందు కేసీఆర్ పాలన వల్ల అభివృద్ధి కుంటుపడి అప్పులు ఇప్పటికుప్పుడిగా చేసి చేతికి అంది వరకు సంపదను దండుకొని ప్రస్తుత కాంగ్రెస్ పాలనను కించపరచడం తులనాడే విధంగా కేసీఆర్ కుటుంబ సభ్యులు ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్న కాంగ్రెస్ పాలనను వంచనకు గురి చేసి తులనాడుతున్నారు ప్రొఫెసర్ కోదండరాం సారథ్యంలో నాడు ఏర్పడ్డ టీజేఏసీ నేతృత్వంలో కలిసొచ్చే పార్టీలను మరియు ప్రజా సంఘాలను కలుపుకొని తెలంగాణను సాధించుకుంటే కేసీఆర్ చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణను తాను ఒక్కడే సాధించానని పెడబొబ్బలు పెడుతూ ఉద్యమకారులను కించపరుస్తున్నాడు తెలంగాణ వాదులారా ఉద్యమకారులారా జూన్ 2 న తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఆవిర్భావ దినోత్సవాన్ని టీజేఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో (ఖానాపురం హవేలీ ప్రశాంతి నగర్ రోడ్ నెంబర్ 17)ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర బాధ్యులు షేక్ మహబూబ్ పాషా కొరకొప్పు దేవిడ్ పాల్గొన్నారు.






# జర్నలిస్టుకి దక్కిన అరుదైన గౌరవం

**బండి కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ కి అరుదైన గౌరవం దక్కింది. శనివారం దక్షిణ భారతదేశంలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ ఊటీ లోని జెమ్ పార్క్ హోటల్ లో ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో జర్నలిస్టు ఖమ్మం జిల్లాకు చెందిన బండి కుమార్ కి గౌరవ డాక్టరేట్ అందజేశారు. డాక్టర్ పి.మోహన్ నాయర్, డాక్టర్ కిమ్, డాక్టర్ ఎ.గోపి కన్నన్, డాక్టర్ ఎస్.బాల మురగన్, డాక్టర్ ఎం. కదిర్వెల్, డాక్టర్ ఆర్. సురేష్ బాబు చే ఈ డాక్టరేటును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేటును ప్రదానం చేసినందుకు ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, వైరా నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేత కమతం రామకృష్ణ, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## మందకృష్ణ మాదిగ కు స్వాగతం తెలిపేందుకు వరంగల్ కు వెళ్లిన జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ నేతలు.




**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదగా అందుకొని శనివారం ఢిల్లీ నుండి వరంగల్ వస్తున్న సందర్భంగ స్వాగతం, అ బి న ం ద న ల ు తెలిపేందుకు జగిత్యాల ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుండి ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం,సురుగు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, రాష్ట్ర మహిళా నాయకురాలు శనిగారపు కాంత, ఉపాధ్యాక్షులు బోనగిరి కిషన్, జిల్లా నాయకులు నక్క సతీష్, బొల్లె అనిల్, నియోజకవర్గ కో ఇన్చార్జ్ సునీల్, రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్, బాబురావు నరసయ్య, పాలెపు బాలరాజు, నాయకులు దుమల రాజ్ కుమార్, పవన్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలువాల లక్ష్మణ్, బిరుదుల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

# రూ.20 లక్షల ప్రమాద భీమా చెల్లించిన వడ్డేపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు

- రూ.1000 లకే రూ.20 లక్షల ప్రమాద భీమా
- ప్రతి ఖాతా దారు ప్రమాద భీమా చెల్లించండి
- ప్రమాద భీమా చెల్లించండి కుంటుంబానికి అండగా ఉండండి
- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చీఫ్ బిజినెస్ మేనేజర్ హరీష్



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 31:** తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ప్రమాదంలో మరణించిన కుటుంబానికి రూ.20 లక్షల చెక్కును అందజేశారు బ్యాంకు అధికారులు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని అందురు గ్రామానికి చెందిన నీరుడి వీరస్వామి అనే ఖాతా దారుడు వడ్డేపల్లి లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రమాద భీమా చెల్లించాడు. వీరస్వామి రూ.1000 వడ్డేపల్లి తెలంగాణ బ్యాంకులో భీమా చెల్లించాడని బ్యాంకు అధికారులు తెలిపారు. అయితే ఇటీవల వీరస్వామి మరణించడంతో ఆయన కుటుంబానికి బ్యాంకు అధికారులు శుక్రవారం నాడు రూ.20 లక్షల ప్రమాద భీమా చెక్కును అందించారు. అయితే ఖాతాదారులకు చీఫ్ బిజినెస్ మేనేజర్ హరీష్ ప్రమాద భీమా గురించి వివరించారు. ప్రతి ఖాతాదారు ప్రమాద భీమా చెల్లించాలని సూచించారు. భీమా చెల్లిస్తే తమ మీద ఆధారపడి ఉంటున్న కుటుంబ సభ్యులు రోడ్డున పడకుండా భీమా సొమ్ము కొంతవరకు సహాయ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ నాగమణి, ఫీల్డ్ ఆఫీసర్ అనుదీప్, క్యాషిర్ ఉమర్ అలీ ఖాన్, గ్రామ పెద్దలు శివన్న గారి హన్మంత్ రావు, మచ్చ వెంకట్ రావు, ఖాతా దారులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# భారత్ జోలికొస్తే తరిమి..తరిమి కొడతాం..తిరంగా ర్యాలీతో దేశ సమగ్రత, సమైక్యతను చాటిన గుండాల మండల ప్రజలు

- భారత్ మాతాకి జై.. జయహో భారత్ అంటూ హోరెత్తిన దేశభక్తి నినాదాలు..
- రెపరెపలాడిన మువ్వెన్నెల జెండాలు..



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** ఆపరేషన్ సింధూరు యాత్ర భారత సాయుధ దళాల తిరంగా ర్యాలీ యాత్రను గోశాల నిర్వకుడు చిరస్మరణీయ రెడ్డి జాతీయ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు భారత్ మాతాకి జై. జయహో భారత్ అంటూ హోరెత్తిన దేశభక్తి నినాదాలు.. రెపరెపలాడిన మువ్వెన్నెల జెండాలు. ఆపరేషన్ సిందూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని గుండాల మండలంలో జరిగిన తిరంగా ర్యాలీకి ప్రజలు పోటెత్తారు. పిల్లలు, పెద్దలు, యువకులు.. రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు.. ఒక్కరేమిటి.. సరిహద్దుల్లోని భారత జవాన్లకు మద్దతుగా తరలివచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తిరంగాయాత్ర నిర్వహించారు మన దేశం దాయాదిదేశం పాకిస్థాన్ దుందుడుకు చేష్టలపై నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం పట్ల అన్నివర్గాల వారు తిరంగయాత్ర నిర్వహించారు. జాతీయ జెండాను గౌరవించడం, దేశభక్తిని, జాతీయ సమైక్యతను ప్రోత్సహించడం, సైనికులకు మద్దతుగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడం ఈ యాత్ర లక్ష్యం. పాచిల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రారంభమైన ఈ యాత్ర గుండాల సాయిబాబా గుడి సర్కిల్ వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలు, ప్రజలు పాల్గొని తమ జాతీయ భావాలను చాటారు శత్రుదేశం దుశ్చర్యపైల మన దేశం ప్రతీకారం తీర్చుకోవడంపై మద్దతు తెలిపారు. మన దేశ చర్య 'మన దేశం ఒకరి జోలికి వెళ్లదు.. ఎవరైనా మన దేశం జోలికి వస్తే చావుదెబ్బ కొడతాం'అని ప్రపంచానికి చాటినట్లయిందని యువత తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. జాతీయ జెండాను చూడగానే ప్రతి పౌరుడిలో దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని, ఇది దేశ ఆత్మను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ ఆపరేషన్లో మన సైనికులు పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి, దేశశక్తిని చాటారని కొనియాడారు. "మహిళల నొసట సిందూరాన్ని తుడిచే వారికి ఇది గట్టి సమాధానం" అని, ఉగ్రవాదులు భారత్పై కన్నెత్తి చూడలేరని హెచ్చరించారు. భారతదేశం యుద్ధం కోరుకోదని, కానీ దాడులకు గట్టిగా సమాధానం ఇస్తుందని, ఉగ్రవాదులకు ఇదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ, ఇటువంటి ఘటనలను ఇకపై సహించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గుజ్జ సోమ నర్సయ్య బిజెపి మండల అధ్యక్షుడు పింగిలి విజయ భాస్కర్ రెడ్డి వివాకర్ రెడ్డి జువాజి కృష్ణా శ్రీనివాస్ శర్మ ఆవుల సాయి తేజ బుక్క చంద్రశేఖర్ అవినాష్ రెడ్డి రమేష్ అంబదాస్ చెద నాగయ్య శ్రీనివాస్ సతీష్ వెంపటి సురేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ స్వాగతం పలికేందుకు వరంగల్ తరలివెళ్లిన ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ

**భువనగిరి,మే 31(క్రైమ్ మిర్రర్):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ శ్రీ అవార్డు అందుకొని మొట్ట మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రం వరంగల్ గడ్డ పై అడుగు పెడుతున్న సందర్భంగా చౌటుప్పల్ మండలం నుండి ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ అధ్వర్యంలో స్వాగతం పలకడం కోసం తరలి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా బోయ లింగస్వామి మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ కేవలం వర్గీకరణ కోసమే కాకుండా సమాజం కోసం అనేక ఉద్యమాలు చేశారు కనుకేనే వారికి పద్మ శ్రీ అవార్డు రావాడం జరిగింది. ఇది కేవలం మాదిగ జాతికి దక్కిన గౌరవం మే కాదు పిడిత వర్గాలన్నీ గర్వపడాల్సిన విషయం అన్నారు. వరంగల్ వెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బోడ్డు శ్రవణ్ కూమార్, ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాము, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిమకండ్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర మాదిగ లు ఉన్నారు,



# జూన్ 2న బండ్లగూడ జాగీర్‌లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు

**అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజు**



**గండి పేట్ ( క్రైమ్ మిర్రర్ ) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గ్రామాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు జూన్ 2న ప్రతి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేత కార్యక్రమాలు జరగనున్నాయని పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఉన్న జెండా స్థలాలను శుభ్రపరచి, కార్యకర్తలు ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి కార్యకర్త, నాయకుడు సమయపాలన పాటిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి పీరాంచెరువు గ్రామం-ఉదయం 8:00 గంటలకు దర్గా ఖలీజ్ ఖాన్- ఉదయం 8:30 గంటలకు బండ్లగూడ గ్రామం -ఉదయం 9:00 గంటలకు గంధంగూడ గ్రామం-ఉదయం 9:20 గంటలకు హైదెరాషాకోట్-ఉదయం 9:35 గంటలకు ఫార్మాయష్ హొటల్ చౌరస్తా -ఉదయం 9:45 గంటలకు ఈ కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్ర స్థాపన దినోత్సవానికి గౌరవం చెల్లించడంతో పాటు పార్టీ శక్తిని ప్రజల్లోకి చాటిచెప్పే అవకాశం కలుగుతుందని నాయకులు భావిస్తున్నారు.

# లింక్ రోడ్లు వేయాలని యువకులు పాదయాత్ర

- మా గ్రామాన్ని పట్టించుకొనే నాయకులు కరువయ్యారు
- దీక్ష తో గుజ్జ గ్రామ యువకులు పాదయాత్ర

**సంస్థాన్ నారాయణపుర్, మే 31(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని గుజ్జ గ్రామం నుండి చల్మెడ, ఏపూరు, లింగ వారి గూడెం, కోతులాపురం ఇతర గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ గుంతలు మయంగా మారి గందరగోళం ఏర్పడింది. గత ప్రభుత్వాలు హామీలు ఇచ్చి గాలికి వదిలేసిన పరిస్థితి నెలకొందని గుజ్జ గ్రామంలోని యువకులు దీక్ష చేపట్టి అనంతరం అన్ని గ్రామాల వరకు పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గతంలో మాజీ ఎమ్మెల్యే కు వినతి పత్రాలు కూడా అందజేయడంతో హామీ ఇచ్చి గాలికోదిలేశారు. మా గ్రామాన్ని పట్టించుకునే నాయకులు కూడా కరువయ్యారు అయినా ఇప్పటివరకు రోడ్ల మరమత్తులు కూడా జరగలేదని వాపోయారు. రోడ్ల నిర్మాణం చేపట్టి పల్లెలకు వెళ్లే రహదారులను మరమ్మతులు చేసి మునుగోడు ప్రాంతంలో ఉన్న చిన్న చిన్న గ్రామాల అభివృద్ధికి ఇప్పుడున్న మునుగోడు ఎమ్మెల్యే



కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి స్పందించి తక్షణమే మా గ్రామాల్లో ఉన్న సమస్యలు రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలిజాల శ్రీను, చిన్నం ప్రశాంత్ కుమార్, బొద్దుల సాంబశివరావు, పగిళ్ల శ్రీకాంత్, ఏనుగుల బాబు, చిన్నం రాజీవ్, పడసనబోయిన శంకర్, బంగారు వేణు,శ్రీపతి సమరసింహారెడ్డి, పోలోజు ప్రకాష్, వెలిజాల శ్రీకాంత్, పరసనబోయిన లింగస్వామి, దోటి సీతారాం, గోపరాజు మని, వెలిజాల మహేష్, పోలోజు శివ తదితరులు పాల్గొన్నారు

# నవ యువ యూత్ క్లబ్ కంప్యూటర్ సమ్మర్ క్యాంపు విజయవంతం

**బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ నుంచి ఏఐ వరకు: సమ్మర్ క్యాంప్ ఆకర్షణ**

**సర్టిఫికేట్ పంపిణీకి సిద్ధం౦ క్యాంప్ ఫైనల్ ఎగ్జామ్ పూర్తి**

**క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్**

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:** నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మే 1వ తేదీన ప్రారంభమైన కంప్యూటర్ సమ్మర్ క్యాంపు విజయవంతంగా ముగిసింది. వివిధ కాలనీల నుండి విద్యార్థులు, గృహిణులు ఈ క్యాంపులో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్యాంపులో బేసిక్ కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు, జీమెయిల్ ఐడి క్రియేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) గురించి కూడా వివరించారు. కంప్యూటర్ ప్రాక్టికల్ ఎగ్జామ్‌లు నిర్వహించగా, శనివారం ఉదయం 9:30 నుండి 10:30 నిముషాల వరకు జరిగిన ఫైనల్ ఎగ్జామ్‌లో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమీషనర్ అడ్వకేట్ బూపాల్, తెలంగాణ సేవా భారతి కార్యదర్శి జయప్రద, తెలంగాణ పద్మశాలి



సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ నేత, సహాయ కార్యదర్శి కాశీగారి యాదగిరి నేత, మోటివేషన్ స్పీకర్ మహేందర్ గురు, నేతాజీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మహేశ్వర్, శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొననున్నారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్, హేమలత, అదేట్ల నరేష్, రాజ్యలక్ష్మి, అశ్విత, ఐశ్వర్య, వాలంటీర్లు కూడికల ఋషికేష్, వాడిగాచర్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో వరి విత్తనాలు

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని సింగిల్ విండో సంఘ కార్యాలయంలో నాణ్యమైన వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సంఘ కార్యాలయంలో సంప్రదించి వరి విత్తనాలను కొనుగోలు చేయాలని తెలిపారు. 50శాతం రాయితీతో జీలుగు విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నట్లు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి శనివారం పత్రికకి ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు.





# ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు పంపిణీ

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వము పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలను శనివారము గుండాల మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు తెలంగాణ ఆదర్శ పాఠశాల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం గుండాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు తెరిచిన మొదటి రోజు ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి దేవనబోయిన లింగయ్య, మోడల్ స్కూల్ పి ఈ టి పందుల మహేష్, కేజీబీవీ టీచర్ కవిత, ఏంఐఎస్ నరేష్, బసవలింగం, ముత్తయ్య,చంద్రకళ, గోపయ్య, బాల నరసయ్య పాల్గొన్నారు.

# కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, మే 31 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా రాబోవు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు సంబంధించి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రతి ఒక్కరికి వివరించాలని, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని సంక్షేమము అభివృద్ధి పక్కనపెట్టి ప్రజల్ని హింసించి డబ్బులు వసూలు చేసుకోవడమే కాంగ్రెస్ పార్టీ పనిగా తయారైందని వివరించారు. ప్రతి కార్యకర్త కు పార్టీ అండగా ఉంటుందని ప్రజలు మళ్లీ కేసీఆర్ ను కోరుకుంటున్నారని తిరిగి కచ్చితంగా కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగి ఎత్తిపోయారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.



## సుపరిపాలనకు ప్రతిరూపం మరాఠా రాణి అహల్యబాయి హోల్కర్

- అహల్య బాయి 300వ జయంతి ఉత్సవాలకు కార్యాచరణ సిద్ధం
- నేడు నర్సాపూర్ చౌరస్తా బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుండి శోభాయాత్ర
- కార్యకర్తలు పిలుపునిచ్చిన మాధవరం కాంతారావు




**బాలానగర్, మే 31 (క్రైమ్ మిర్రర్) :** సుపరిపాలనకు ప్రతిరూపంగా మరాఠా రాణి అహల్యాబాయి హోల్కర్ నిలిచిందని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు అన్నారు. ధర్మ పరిరక్షణకు, సుపరిపాలనకు, మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనమైన మరాఠా మాల్వా సామ్రాజ్యపు హోల్కర్ వంశ మహారాణి, రాజమాత, పుణ్యశ్లోక అహల్యాబాయి హోల్కర్ 300వ (త్రిశత) జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జూన్ నేడు ఉదయం పది గంటలకు, బాలానగర్-నర్సాపూర్ చౌరస్తా, బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుండి రాజు కాలనీ, అంబేద్కర్ విగ్రహం, వరకు శోభాయాత్ర ర్యాలీ చేపడుతున్నట్లు కాంతారావు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, తెలంగాణ రాష్ట్ర బీజేపి నాయకులు యన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, మాధవి, జయశ్రీ, మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ యస్.మల్లారెడ్డి పాల్గొంటారని, ఎన్నో హిందూ దేవాలయాలను, ధర్మశాలలను నిర్మించి సనాతన హిందూ ధర్మ పరిరక్షణ చేసిన వీరవనిత అహల్యాబాయి హోల్కర్ చరిత్రను నేటితరానికి తెలియజేస్తూ కొనసాగే శోభాయాత్రలో ప్రతిఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కాంతారావు పిలుపునిచ్చారు.

## పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత**

**భద్రాద్రి కొత్తగూడెం మే 31 :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాను ప్రకారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ పోలీసుల చేత మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు వాడడంతో రోగాల బారిన పడుతున్నారని, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. యువత పొగాకు ఉత్పత్తులు విని యోగించకుండా చూడాలని ఈ విషయంలో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని అన్నారు. పొగాకు, సిగరెట్, ఆల్కహాల్ వినియోగం వలన గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ వస్తుందని మరియు మనిషి బలహీన పడిపోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపో తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజ మల్లు, పీ.పీ పీవీడీ లక్ష్మి, స్పెషల్ పి. పి. వి. నాగిరెడ్డి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్య నారాయణ, న్యాయవాదులు, ఏ.వో జె. కిరణ్ కుమార్, న్యాయశాఖ ఉద్యోగులు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, మే 31 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వర్షాకాలంలో జీహెచ్ఎంసీ దోమల నిర్మూలన చర్యలపై ఎంటమాలజీ డిపార్ట్మెంటు ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ మొత్తం కాలనీలో బస్తీలలో వర్షపు నీరు ఎక్కడెక్కడ చేరుతుందో అక్కడ రసాయనాలు పిచికారి చేసి దోమలు వృద్ధి కాకుండా చర్యలు తీసుకునే విధంగా శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ సోనీ, ఎస్ఎఫ్ఐ యాదిలాల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రధానంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నాయని, మన ఆరోగ్యాన్ని క్షీణింప చేసే దిశగా దోమలు శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. దోమలు మలేరియా, డెంగ్యూ, ఫ్లూ వైరస్ జ్వరం, చికున్‌గున్యా మరియు జికా వైరస్ వంటి వ్యాధులు సంక్రమిస్తాయని, ఈ వ్యాధులు తీవ్రమైన అనారోగ్య కారణంగా వ్యాధుల పట్ల తప్పనిసరిగా చికిత్స తీసుకోవాలని తెలిపారు. ఆయా దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.దోమల నివారణకు సిబ్బంది బస్తీలు కాలనీలలో ఫాగింగ్ నిర్వహించాలని, నీటితేమ ఉన్న ప్రాంతాల్లోని నాలాలు, చెరువులో ఆయిల్ బాల్స్ వదిలేయాలని తెలిపారు. దోమల నివారణ మందు స్ప్రేయింగ్, గెమాక్సిన్ పౌడర్లు వాడాలన్నారు. సంబంధిత ఆరోగ్య కేంద్రాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా జ్వరం అనిపిస్తే వైద్య సిబ్బందికి వెంటనే తెలియజేయాలన్నారు. చిన్నారుల దోమ తెరల వినియోగంపై అవగాహన కల్పించారు. వేసవిలో శరీరంలో నీటి శాతం తగ్గుతుందని, తరచుగా నీరు, ద్రావణాలు తీసుకోవాలని, లేకపోతే శరీర ఉష్ణోగ్రతలు పెరుగుతాయని తెలిపారు. పిల్లల విషయంలో మరింత శ్రద్ధ చూపాలని వివరించారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపట్టి జ్వర లక్షణాలున్న వారిని గుర్తించిన వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాలని ఆదేశించారు. సిబ్బంది సమన్వయంతో దోమల నివారణా చర్యలు చేపట్టి, డ్రై డే పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి సమిష్టి కృషితో వ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చిచ్చు పెట్టింది బీజేపీ అగ్ర నాయకత్వం కాదా?

**బిఆర్ఎస్, బిజెపి ఇవాళ గొడవ, రేపు కలయిక! ఇదే కదా ఊసరవెల్లి రాజకీయాలు**

**బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు రాష్ట్రంలో కాంగ్రెస్ కు వస్తున్న ఆదరణను డైవర్ట్ చేయాలని కొత్త నాటకాలు ఆడుతున్నారు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి, మే 31 (క్రైమ్ మిర్రర్) :** బిఆర్ఎస్, బిజెపి ఇవాళ గొడవ, రేపు కలయిక! ఇదే కదా ఊసరవెల్లి రాజకీయాలు అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బీజేపీ, బిఆర్ఎస్ ఒక్కటే అని మేము మొదటి నుంచి చెబుతున్నామని, కవిత మాటలతో ఆ విషయం ఋజువు అయిందని, బిఆర్ఎస్, బీజేపీలో విలీనం చేయాలని చూస్తున్నారు అని కవిత ఇప్పుడు అంటుంది, ఆల్రెడీ కేసీఆర్ బిఆర్ఎస్ ను ఎప్పుడో బీజేపీ లో కలిపిండు, మేము 2023 లోనే బీజేపీ, బిఆర్ఎస్ లు ఒక్కటే అని అప్పుడు పీసీసి అధ్యక్షుడు, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలపడుతుందో ఆనాడు కేసీఆర్ జాతీయ పార్టీ అని కేసీఆర్ కొత్త డ్రామా లేపిండు అని అన్నారు. బిఆర్ఎస్ తో లోపాయికారి ఒప్పందం తోనే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ వల్లే బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలిచిందని అన్నారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ మోసం చేసి, అన్ని వర్గాలను మోసం చేస్తూ దారుణమైన పరిపాలన చేశారు అని, ప్రజల సమస్యలపై ఒకటి కూడా మాట లేదు, కానీ అధికారం కోసం మాత్రం ప్లాన్లు ఫుల్లు చేస్తారన్నారు. ఒక్కో ఎన్నిక వచ్చినప్పుడు ఒకరిని తిడితే, ఎన్నికల తర్వాత మళ్ళీ చేతులు కలుపుతారు అని అన్నారు. కల్వకుంట్ల పార్టీ మునిగి పోయే నావ కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని ఎవరు మునిగి పోలేదు దానికి ఉదాహరణ మీ నాయన కేసీఆర్ కాంగ్రెస్ ను నమ్ముకొని మీ నాయన కేసీఆర్ ఎదిగిండు, దేశ ప్రజాస్వామ్యం ఉన్నంత వరకు కాంగ్రెస్ బ్రతికే ఉంటుంది అని అన్నారు. బీజేపీ నేతలు ఎలా అమ్ముడు పోయారో రాజాసింగ్ చెప్పారని, ఆయన ఆరోపణలపై కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటలకు సమాధానం చెప్పే దమ్ముందా అని అన్నారు. బిఆర్ఎస్ మూడు ముక్కలాటలో సూత్రధారులు, పాత్రధారులు బీజేపీ పార్టీ నే అని అన్నారు. ఈ దేశంలో ఏ ప్రాంతీయ పార్టీలైనా మీతో స్నేహం చేసిన పాపానికి తిమింగలం లెక్క మింగేస్తారు అది మీకున్న నైజం అని అన్నారు. ఆ ప్రాంతీయ పార్టీలకు జీవ సత్వాలు లేకుండా నాశనం చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. ఆ కుటుంబం మధ్య చిచ్చు పెట్టింది బీజేపీ నాయకులు కాదా? బండి సంజయ్ రేవంత్ రెడ్డి దేశ ద్రోహి అంటుండు, సీజ్ ఫైర్ ఎందుకు అమలు చేశారు. దేశ ప్రజలకు తెలియ జేయండి అనడం దేశ ద్రోహమా? బండి సంజయ్, కిషన్ రెడ్డి తమ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం దౌర్భాగ్యం. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన సాగిస్తుండు 17నెలల కాలంలో చెప్పినవి, చెప్పనవి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నం అని అన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత బండి సంజయ్, కిషన్ రెడ్డి లకు లేదన్నారు. ట్రంప్ ప్రలోభాలకు ప్రధాని మోదీ లొంగిపోయారని, దేశ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన వాళ్ళు రాహుల్ గాంధీ పై విమర్శలు చేస్తున్నారని, యుద్ధ టైంలో కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇచ్చిందని, సైనికులకు రాహుల్ గాంధీ అండగా నిలిచారని అన్నారు. ట్రంప్ కి తల్లొగ్గి యుద్ధం ఎందుకు ఆపారని దేశ ప్రజలు ప్రశ్నిస్తున్నారని, మోదీ, కేంద్ర మంత్రులు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.

